# నిర్మాణాత్మక మూల్యాంకనం-II
## 9వ తరగతి (తెలుగు)

I అవగాహన - ప్రతిస్పందన

అ) కింది పేరా చదివి ఏవైన నాలుగు ప్రశ్నలు తయారు చేయండి.

"భారత జాతీయోద్యమ నాయకుల్లో బిపిన్ చంద్రపాల్ ఒకడు. ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్న సైచెల్ లో జన్మించాడు. సహాయ నిరాకరణోద్యమానికి పిలుపునిచ్చాడు. దేశ స్వాతంత్ర్యం కోసం, అభ్యుదయం కోసం పాటుపడ్డాడు. కవులనూ, పండితులనూ, తత్త్వవేత్తలనూ ప్రవక్తలనూ, నాయకులనూ, సాధారణ ప్రజలనూ, అందరినీ ఆహ్వానించాడు. ఈ విధంగా దేశానికి సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కొక్క రంగాన్ని ఎంచుకొని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు.

II వ్యక్తీకరణ - సృజనాత్మకత

అ) లఘురూప సమాధాన ప్రశ్నలు

1. "ఇతరుల్ని అర్థం చేసుకున్నవాడు జ్ఞాని" ఈ వాక్యం పై మీ అభిప్రాయం రాయండి.
2. వసంతశోభ ఎలా కమునీకుండో సొంత మాటల్లో రాయండి.

ఆ) వ్యాసరూప సమాధాన ప్రశ్న

1. శివతాండవం గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

III భాషాంశాలు (బహుళైచ్ఛిక ప్రశ్నలు)

1. నాలోని పదిహేనేళ్ళ జిజ్ఞాస మేల్కొంది. గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి.
   అ) జ్ఞానము ఆ) అజ్ఞానం ఇ) తెలుసుకోవాలనే కోరిక ఈ) విజ్ఞానం.
2. కొలనులో తామరలు వికసింపజేస్తాయి. గీత గీసిన పదానికి పర్యాయ పదాన్ని గుర్తించండి.
   అ) తమ్ములు, కలువలు ఆ) జాజులు, కలువలు ఇ) కలువలు, గులాబీలు ఈ) తమ్మివిరులు, తమ్ములు.
3. వెన్నెల విరగకాస్తే హాయి కలుగుతుంది. గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి.
   అ) నిశీథి, కౌముది ఆ) కౌముది, చంద్రిక ఇ) చంద్రిక, నిశీథి ఈ) జాబిల్లి, కైరవం.
4. ఆకాశం మేఘావృతమై ఉంది. గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి.
   అ) అకసం ఆ) ఆకసం ఇ) అకాసం ఈ) ఆకాసం.
5. 'విద్యార్థి' - పదం ఏ సంధి?
   అ) సవర్ణదీర్ఘసంధి ఆ) గుణసంధి ఇ) యణాదేశ సంధి ఈ) వృద్ధిసంధి.
6. జిడ్డు కృష్ణమూర్తి గారు ఎన్నో మంచి విషయాలు చెప్పారు. ఇది ఏ వాక్యం?
   అ) సంక్లిష్ట వాక్యం ఆ) సంయుక్త వాక్యం ఇ) కర్మణి వాక్యం ఈ) కర్తరి వాక్యం
7. 'భరనభభరవ' గణాలు ఏ వృత్తానికి చెందినవి.
   అ) చంపకమాల ఆ) శార్దూలం ఇ) ఉత్పలమాల ఈ) మత్తేభం.
8. కర్పూరం వెన్నెల వలె చల్లదనాన్ని కలిగిస్తుంది — ఈ వాక్యంలో గల అలంకారం.
   అ) ఉపమా ఆ) రూపకం ఇ) ఉత్ప్రేక్ష ఈ) శ్లేష